KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...








Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 సంచిక 193 | శనివారం 14 జూన్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-


## రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే కేటీఆర్‌కు నోటీసులు - ఎమ్మెల్సీ కవిత



2 లో

ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇవ్వడంపై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత స్పందించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రియాక్ట్ అయిన కవిత.. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారని ఆరోపించారు. కాంగ్రెస్ సర్కార్ కేటీఆర్‌కు మళ్ళీ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. మీరు ఎన్ని కుట్రలు పన్నినా మీ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగడుతూనే ఉంటామని పేర్కొన్నారు.

కాగా, గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ పార్టీలో అన్నాచెల్లెలు కేటీఆర్, కవిత మధ్య కోల్డ్ వార్ నడుస్తోన్న విషయం తెలిసిందే. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని పరోక్షంగా కేటీఆర్‌ను ఉద్దేశిస్తూ కవిత చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపాయి.

# జూలై నాటికి సర్పంచ్ ఎన్నికలు

## త్వరలోనే నోటిఫికేషన్ విడుదల




- లోకల్ బాడీ ఎన్నికలకు రంగం సిద్ధం
- కాంగ్రెస్ విజయమే లక్ష్యం అని మంత్రి సీతక్క పిలుపు
- సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ అంతర్గత విభేదాలు మరిచి సమిష్టిగా పని చేయండి
- లోకల్ బాడీ ఎన్నికల నోటిఫికేషన్కు ప్రభుత్వ స్పీడ్ అప్
- స్థానిక సంస్థల ఎన్నికల హింట్ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి

2 లో

స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. ఈ క్రమంలోనే లోకల్ బాడీ ఎన్నికలపై తాజాగా మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలను జూలైలో నిర్వహించబోతున్నామని, ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుందని చెప్పారు. ఈ ఎన్నికల్లో అన్ని జీపీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని, అందుకోసం పార్టీలో కొత్త, పాత నేతలు అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరూ సమిష్టిగా పని చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

### సర్కార్ స్పీడప్,పదే పదే మంత్రుల ప్రస్తావన

ఎన్నికల నిర్వహణ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనతో భేటీ అయిన ఆయా జిల్లాల నేతలకు హింట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. జూలైలో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు అందుకు సిద్ధంగా ఉండాలని సూచించినట్లు ప్రచారం జరుగుతోంది.



# కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

- కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు
- 16న విచారణకు రావాలని ఏసీబీ ఆదేశం
- జనవరి10న తొలిసారి విచారణకు వెళ్లిన కేటీఆర్
- అదే నెల 7న ఈ కేసులో ఈడీ విచారణకు హాజరు
- గత నెల 28న ఏసీబీ నోటీసులు..

ఫార్ములా-ఈ కారు రేసులో ఏ1 గా మాజీ మంత్రి

2 లో

# లై డిటెక్టర్ పరీక్షలకు నేను సిద్ధం.. మీరు సిద్ధమా..?

- నోటుకు ఓటు కేసు ఎదుర్కొన్న రేవంత్ రెడ్డి సిద్ధమా?
- కాంగ్రెస్ కుట్రలు ప్రజలను మోసం చేయలేవు
- ఫార్ములా ఈ నిధులపై కాంగ్రెస్ మాయాచిక్కులు
- గతంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డవాడే ఇప్పుడు సీఎం?
- ఏసీబీ విచారణకు పూర్తిగా సహకరిస్తా : చట్టాన్ని గౌరవిస్తున్నా
- పూటకో వేషం వేస్తున్న సీఎం ప్రజల దృష్టి మళ్లించలేడు
- రేవంత్ కేసు పెండింగ్‌లోనే.. దాన్ని మొదట విచారించండి
- ఏసీబీ నోటీసులపై కేటీఆర్ కౌంటర్

02

కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం ఏసీబీ అధికారులు జారీ చేసిన నోటీసులపై కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'అబద్ధాలతో అధికారంలోకి వచ్చి, ప్రభుత్వాన్ని నడపడం చేతకాని వ్యక్తి ముఖ్యమంత్రి గా ఉన్నాడు. ప్రజల దృష్టిని మరల్చేందుకు పూటకో వేషం వేస్తున్నాడు. రోజుకో కుట్ర చేస్తున్నాడు. ఈ చిల్లర చేష్టలు, పనికిరాని డ్రామాలతో పోరాటాలను ఆపలేవు. తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం తాము చివరి వరకూ పోరాడుతాం. ఈ విషయం కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలి అని అన్నారు .

# బొమ్మలు చూపెట్టి వెళ్లిపోయే ప్రభుత్వం కాదు..

- ధరణిని బంగాళాఖాతంలో వేసి భూభారతి చట్టం తీసుకొచ్చాం
- గత ప్రభుత్వం చేసిన అప్పులకు నెలకు రూ. 6500 కోట్లు చెల్లిస్తున్నాం
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మూడు సంవత్సరాల్లో 20 లక్షల గృహాల లక్ష్యం
- సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల్లా పరిగెత్తిస్తున్నాం: రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై పొంగులేటి ప్రశంసలు



2 లో

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా గత ప్రభుత్వం అమలు చేశామని చెప్పుకుంటున్న కార్యక్రమాలు వేటిని పక్కన పెట్టకుండా అదనంగా కొత్త సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

# తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్

## : మంత్రి శ్రీధర్ బాబు



2 లో

తెలంగాణ రాష్ట్రం దేశంలో ఇతర రాష్ట్రాలకు సంక్షేమం, అభివృద్ధిలో రోల్ మోడల్ గా నిలుస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం బంజారాహిల్స్ తాజ్ డెక్కన్ హోటల్ లో 'ఇంటర్నేషనల్ బిజినెస్ కొలాబరేషన్(ఐబీసీ)' ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్లోబల్ లీడర్స్ సమ్మిట్ - 2025'ను లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. రాష్ట్ర పురోగతి భాగస్వామ్యం అయ్యేందుకు ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పలు దేశాల ప్రతినిధులను మంత్రి కోరారు.


# కొమ్మినేనికి బిగ్ రిలీఫ్..



2 లో

## నేటి మాట

విజయం సాధించిన వ్యక్తి గా కాదు,విలువలు కలిగిన వ్యక్తిగా ఎదగడానికి ప్రయత్నించు..



- ఆల్బర్ట్ ఐన్ స్టీన్



2 లో

# ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలి

## : సీఎం రేవంత్

- విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం: సీఎం రేవంత్
- 20 మందికి పైగా పిల్లలున్న చోట్ల 571 కొత్త పాఠశాలలు
- విద్యా వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుడుతున్న ప్రభుత్వం
- ఉపాధ్యాయులకు ట్రైనింగ్, విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిపై సీఎం దృష్టి
- హెచ్ఎండీఏ, మున్సిపాలిటీలలో కొత్త పాఠశాలల ఏర్పాటుకు సూచనలు డే స్కాలర్స్‌కు కూడా గురుకులాల మాదిరిగా సదుపాయాల కల్పనపై పరిశీలన
- కౌన్సిలింగ్ ద్వారా విద్యార్థుల్లో బాధ్యతాభావం పెంచాలి: సీఎం సూచన

02

విద్యావ్యవస్థలో మార్పులు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జూన్ 13న విద్యాశాఖ అధికారులతో రివ్యూ చేసిన సీఎం రేవంత్.. ప్రభుత్వ స్కూళ్లలో విద్యా ప్రమాణాలు పెంపే తమ లక్ష్యమనన్నారు.నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు.

విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు,ఉపాధ్యాయులకు ట్రైనింగ్, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత ఖర్చైనా వెనుకాడొద్దు. రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలు ప్రారంభిస్తున్నాం.విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాల పెంపునకు విద్యా వ్యవస్థను మార్పు చేయాలి. హై స్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్ లో తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుంది.


# తెలంగాణను అప్పులలో ముంచిన కేసీఆర్

- కేంద్రం ఉగ్రవాదులతో కాల్పుల విరమణ చేసుకుంది.. మావోయిస్టులతో చర్చలకు వస్తలేదు..
- కేసీఆర్ కాళేశ్వరంతో రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారు
- కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నిలబెట్టుకోలేక కుంగిపోతోంది
- ఎడ్ల గురువా రెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన కూనంనేని



2 లో

# బెదిరింపు కాల్స్ నాకు వస్తే పట్టించుకోరా..?




2 లో

- మేయర్ కి వస్తే తక్షణమే నిందితుడిని అరెస్ట్ చేశారు..
- పోలీసులపై మండిపడిన బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్..
- నాకు బక్రీద్ కంటే ముందు నుంచి బెదిరింపులు వచ్చినా పట్టించుకోలేదు : రాజా సింగ్

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...



# కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుకు ఏసీబీ మరోసారి నోటీసులిచ్చింది. ఫార్ములా ఈ కారు రేసు కేసులో జూన్ 16 న విచారణకు హాజరు కావాలని పేర్కొంది. ఈ కేసులో ఇదివరకే ఓసారి ఆయన విచారణకు హాజరైన సంగతి తెలిసిందే.

జనవరి 9వ తేదీన సుమారు ఆరున్నర గంటలపాటు కేటీఆర్‌ను ఏసీబీ విచారించింది. ఆపై ఈ ఏడాది మే 28వ తేదీన మరోసారి నోటీసులు ఇచ్చింది. అయితే అమెరికా పర్యటన నేపథ్యంలో ఆయన విచారణకు హాజరు కాలేకపోతున్నట్లు తెలియజేశారు. దీంతో మరోసారి ఇవాళ మూడోసారి నోటీసులు జారీ చేసింది. సోమవారం ఉదయం 10గం. విచారణకు రావాలని ఏసీబీ తన నోటీసుల్లో స్పష్టం చేసింది.

ఫార్ములా ఈ కారు రేసు కేసులో.. కిందటి ఏడాది డిసెంబర్ 29వ తేదీన ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. జనవరి మొదట్లో విచారణకు హాజరయ్యే క్రమంలో అధికారులు అనుమతించకపోవడంతో వెనక్కి వచ్చేశారు. ఆ సమయంలో ఆయన రాతపూర్వక వివరణ ఇచ్చారు. తిరిగి.. 9వ తేదీ విచారణకు హాజరై ఏసీబీ ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.

# లై డిటెక్టర్ పరీక్షలకు నేను సిద్ధం.. మీరు సిద్ధమా..?

మొదటి పేజీ తరువాయి

ఫార్ములా ఈ రేసు నిర్వహణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం, బ్యాంకు ద్వారా పంపిన రూ.44 కోట్లు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ అకౌంట్‌లోనే ఉన్నా, వాటిని వెనక్కి రప్పించడం చేతకాని ముఖ్యమంత్రి మరోసారి ఏసీబీ నోటీసులు పంపాడు.

చట్టాలను గౌరవించే పౌరుడిగా, తప్పకుండా సోమవారం ఉదయం 10 గంటలకు ఏసీబీ విచారణకు హాజరవడంతోపాటు.. విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తానని మాటిస్తున్నాను. అయితే, పదేళ్ల క్రితం నోటుకు ఓటు కుంభకోణంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రేవంత్ రెడ్డి కేసు కూడా ఇదే ఏసీబీ పరిధిలో పెండింగ్‌లో ఉంది. ఇద్దరిపై కూడా ఏసీబీ కేసులున్న నేపథ్యంలో.. ఇద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు జడ్జి సమక్షంలో లైవ్ టెలివిజన్ సాక్షిగా లై డిటెక్టర్ టెస్టును ఎదుర్కోవడానికి నేను సిద్ధం. రేవంత్ రెడ్డి సిద్ధమా?' అని కేటీఆర్ సంచలన సవాల్ చేశారు.

# జూలై నాటికి సర్పంచ్ ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి

అందుకు అనుగుణంగా గత వారం నుంచి రాష్ట్ర మంత్రులు సైతం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై ఫోకస్ పెట్టారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు తాము పాల్గొంటున్న సమావేశాల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల అంశాన్ని పదే పదే ప్రస్తావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించినట్లుగానే లోకల్ బాడీ ఎన్నికల్లోనూ గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. మంత్రుల నోట ఎన్నికల అంశం ప్రస్తావన పెరుగుతుండటంతో ఏ క్షణంలోనేనా నోటిఫికేషన్ రాబోతున్నదనే చర్చ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. ఎన్నికల నిర్వహణ విషయంలో ప్రభుత్వ కసరత్తు సైతం స్పీడప్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అధికారులకు ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం సైతం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహింస్తోంది. పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితా, సిబ్బంది కొరత లేకుండా చూసేలా చర్యలు తీసుకుంటోంది.

# బొమ్మలు చూపెట్టి వెళ్లిపోయే ప్రభుత్వం కాదు..



రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా గత ప్రభుత్వం అమలు చేశామని చెప్పుకుంటున్న కార్యక్రమాలు వేటిని పక్కన పెట్టకుండా అదనంగా కొత్త సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో దొరవారు చేసిన అప్పులకు అసలు వడ్డీ కలిపి ప్రతి నెల రూ.6500 కోట్లు కడుతున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల్లా పరుగులు పెట్టిస్తున్నామని చెప్పారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నలుగురు వ్యక్తులు తమ స్వార్థం కోసం ధరణిని తీసుకువచ్చారు. దీంతో ప్రజలను హింసపెట్టారు. కానీ మేమొచ్చాక ఇచ్చిన మాట ప్రకారం ధరణిని బంగాళాఖాతంలో వేశామని దాని స్థానంలో అద్భుతమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని చెప్పారు. మీ గ్రామానికే రెవెన్యూ అధికారులు వచ్చి భూసమస్యలు పరిష్కరిస్తారని.. ఏ ఒక్కరూ కూడా ఆలి మెడలో తాళి అమ్ముకుని కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుడా భూభారతి చట్టాన్ని తెచ్చుకున్నామన్నారు.

**బొమ్మలు చూపెట్టి వెళ్లిపోయే ప్రభుత్వం కాదు:**

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి ఇస్తామని గత ప్రభుత్వం మాదిరిగా బొమ్మలు చూపించి వెళ్లిపోయే ప్రభుత్వం మాది కాదని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. రాబోయే మూడేళ్లలో సుమారు 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని, పేదల కోరికను నెరవేర్చాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు. ఎవరికైనా ఇందిరమ్మ ఇళ్లు రాకపోతే కంగారుపడవద్దని సూచించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి తీసుకువచ్చేందుకు అసెంబ్లీ ఎన్నికల్లో ఏకరమైన ప్రేమ, అభిమానం చూపించారో రాబోయే అన్ని ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీకి స్థానిక నాయకులు, అభిమానులు, ప్రజలు అదే రకమైన ప్రమాభిమానాలు చూపించాలని విజ్ఞప్తి చేశారు.

# కొమ్మినేనికి బిగ్ రిలీఫ్..



సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు కు బిగ్ రిలీఫ్ లభించింది. సాక్షి చానెల్‌లో అమరావతి రైతులు, మహిళలపై కించపర్చేలా డిబేట్ నిర్వహించడంతో పాటు అసభ్యకర ప్రశ్నలు వేయడంపై కొమ్మినేనిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో ఆయన తరపున సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు అయింది. ఈ పిటిషన్‌పై తాజాగా విచారించిన ధర్మాసనం.. కొమ్మినేనిని విడుదల చేయాలని ఆదేశించింది. మరోసారి అలాంటి వ్యాఖ్యలు చేయొద్దని హెచ్చరించింది. కొమ్మినేని విడుదలకు సంబంధించిన అన్ని నిబంధనలను ట్రయల్ కోర్టు చూసుకుంటుందని సుప్రీంకోర్టు తెలిపింది.

# ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలి: సీఎం రేవంత్



విద్యావ్యవస్థలో మార్పులు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జూన్ 13న విద్యాశాఖ అధికారులతో రివ్యూ చేసిన సీఎం రేవంత్.. ప్రభుత్వ స్కూళ్లలో విద్యా ప్రమాణాలు పెంపే తమ లక్ష్యమనన్నారు. నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు.

విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు ట్రైనింగ్, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత ఖర్చైనా వెనుకాడొద్దు. రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలు ప్రారంభిస్తున్నాం. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాల పెంపునకు విద్యా వ్యవస్థను మార్పు చేయాలి. హై స్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్ లో తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుంది.

విద్యాశాఖ,పురపాలక శాఖతో సమన్వయం చేసుకుని హెచ్ఎండీఏ,మున్సిపల్ లే అవుట్ లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో స్కూళ్లు ఏర్పాటు చేయాలి. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు,పాఠ్యపుస్తకాలు అందిస్తుండటంతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గుచూపుతున్నారు. డే స్కాలర్స్ కు క ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యాయనం చేయాలి. పిల్లలకు కుటుంబం,సమాజం పట్ల బాధ్యయతను తెలియజేసేలా కౌన్సిలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా ధృడంగా తయారవడంతో పాటు బాధ్యతగల పౌరులుగా రాణిస్తారని సీఎం రేవంత్ అధికారులకు సూచించారు.

# లక్కీగా సీట్ బెల్ట్ ఓపెన్ అయింది.. మృత్యుంజయుడు రమేష్ విశ్వాస్



అహ్మదాబాద్ విమానం ప్రమాదం నుంచి బయటపడిన ఒకేఒక్కడు రమేష్ విశ్వాస్ కుమార్ బెడ్‌పై చికిత్స పొందుతూ మీడియాతో మాట్లాడారు. తాను ఎలా బతికానో తనకే తెలియదని అన్నాడు. అంత పెద్ద భీకర పేలుడు ధాటికి అసలు బతుకుతానని కలలో కూడా ఊహించలేదని తెలిపాడు. నిజంగా ఇది అశ్చర్యంగా ఉందన్నాడు. ప్రమాద సమయంలో సీట్ బెల్ట్ తీయడానికి ప్రయత్నించానని.. అదృష్టవశాత్తు కరెక్ట్ టైమ్‌లో సీట్ బెల్ట్ బెల్ట్ ఓపెన్ అవ్వడం వల్లే ప్రమాదం నుంచి బయటపడ్డానని చెప్పుకొచ్చాడు. తన ముందు ఉన్నోళ్లంతా కళ్లెదుటే చనిపోయారని పేర్కొన్నాడు. టేకాఫ్ అయన అర నిమిషంలోనే అంతా.. అయిపోయిందని అన్నాడు. ప్రధాని నరేంద్ర మోడీ తనను పరామర్శించారని.. ఆరోగ్యం ఎలా ఉందని అడిగారని రమేష్ విశ్వాస్ కుమార్ మీడియాకు తెలిపారు.

# తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ : మంత్రి శ్రీధర్ బాబు




తెలంగాణ రాష్ట్రం దేశంలో ఇతర రాష్ట్రాలకు సంక్షేమం, అభివృద్ధిలో రోల్ మోడల్ గా నిలుస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం బంజారాహిల్స్ తాజ్ డెక్కన్ హెూటల్ లో 'ఇంటర్నేషనల్ బిజినెస్ కొలాబరేషన్(ఐబీసీ)' ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్లోబల్ లీడర్స్ సమ్మిట్ %-% 2025'ను లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. రాష్ట్ర పురోగతి భాగస్వామ్యం అయ్యేందుకు ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పలు దేశాల ప్రతినిధులను మంత్రి కోరారు. మొదట్లో చాలా మంది తెలంగాణ ఏర్పాటు అసాధ్యమన్నారు. కానీ.. ఆనతి కాలంలోనే తెలంగాణ అన్ స్టాపబుల్ అనే స్థాయికి ఎదిగిందని చెప్పారు.

రాష్ట్ర జీడీపీ రూ.16.12 లక్షల కోట్లకు చేరిందని, 10.1 శాతం వృద్ధి రేటుతో దేశ సగటు (9.9శాతం)ను దాటేసిందని చెప్పుకొచ్చారు. తలసరి ఆదాయం రూ.3.79 లక్షలు. ఇది దేశ సగటు కంటే 1.8 రెట్లు ఎక్కువ అని అన్నారు. ఏడాదిన్నర కాలంలోనే రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను సేకరించామని, గత 14 నెలల్లో లైఫ్ సైన్సెస్ లో రూ. 40వేల కోట్ల పెట్టుబడులను సాధించామని అన్నారు. అంతే కాకుండా 2 లక్షల ఉద్యోగాలు సృష్టించామని పేర్కొన్నారు. రాష్ట్ర జీడీపీలో సేవల రంగం వాటా 66.3 శాతం. దేశంలో ఇది 55 శాతంగా ఉంది. ఇవి అంకెలు కాదు... తెలంగాణ పురోగతికి నిదర్శనాలు' అని మంత్రి వివరించారు. ప్రతి భాగస్వామ్యం ఒక లావాదేవీ కాదు... అది ఒక మార్పు.

అందుకే అంతర్జాతీయ భాగస్వామ్యాలతో తెలంగాణ పురోగతిని మరో అడుగు ముందుకు తీసుకెళ్లాలని మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఆగ్రో ఇన్నోవేషన్, ఏఐ గవర్నెన్స్, స్మార్ట్ హెల్త్ సిస్టమ్స్, డిజిటల్ ఫార్మింగ్, ఫ్యూచర్%-%రెడీ ఎడ్యుకేషన్, సస్టైనబుల్ మానుఫ్యాక్చరింగ్, క్లీన్ ఎనర్జీ తదితర అంశాల్లో ప్రపంచ దేశాలతో పని చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మిగిలిన రాష్ట్రాలు ట్రెండ్‌ను అనుసరిస్తే, తెలంగాణ దాన్ని సృష్టిస్తుందని, అందుకే కేవలం ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు మాత్రమే రావొద్దు. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యమయ్యేందుకు కలిసి రండి' అని పిలుపునిచ్చారు. 'బ్రెజిల్, జర్మనీ, రష్యా, కామెరూన్, మాల్టా, యూకే, బల్గరేయా, బెల్జియం, యూఏఈ, దుబాయి తదితర 25 దేశాల ప్రతినిధులు ఒకే వేదిక పైకి రావడం శుభపరిణామమని, ఇది ఒక సదస్సుగా మిగిలిపోకుండా వివిధ దేశాల మధ్య సంస్కృతి, వ్యూహాలు, టెక్నాలజీ బదలాయింపునకు వారధిగా నిలవాలని మంత్రి కోరారు.

తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలు, ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సహాకాలను మీ దేశంలోని పారిశ్రామికవేత్తలకు వివరించండి. ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ డిప్లొమేటిక్ రిలేషన్స్(ఐవోడీఆర్) మాల్టా గవర్నర్ లిల్లో మత్రా, కార్యదర్శి మార్సెల్లో పట్టి, బెల్జియం ఎంపీ ఇవాన్ పెట్రోవ్, జర్మనీ డిప్లొమాట్ డానియల్ జెర్బిన్, అర్జెంటీనా ఎంపీ క్లాడియో సింగోలనీ, ఐబీసీ ఛైర్మన్ సాల్మన్ గట్టు, డైరెక్టర్ గ్లోరియా సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను అప్పులలో ముంచిన కేసీఆర్

సంపన్నమైన తెలంగాణ రాష్ట్రాన్ని కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టి అప్పుల రాష్ట్రంగా మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్చారని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. తెలంగాణలో కాళేశ్వరంపై విచారణ జరుగుతోందని అన్నారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఇంజనీర్స్‌దే పాత్ర ఉందని తమకు ఏం తెలియదని అనడం సరికాదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తీర్చలేక కుంగిపోతోందని విమర్శించారు కూనంనేని సాంబశివరావు.ని ఆరోపించారు. అలాగే, ఎయిర్ ఇండియా ప్రమాదంలో మరణించిన వారికి సంతాపం తెలుపుతున్నాం.. ఈ ప్రమాద ఘటనపై కేంద్రం ఫెయిల్ అయింది.. మాజీ ముఖ్యమంత్రి ప్రమాదంలో మరణించడం దురదృష్టకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తీర్చలేక కుంగిపోతోంది.. బీఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయవద్దు అని కూనంనేని సూచించారు.

శుక్రవారం సిద్దిపేట మాజీ ఎమ్మెల్యే ఎడ్ల గురువారెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మీడియాతో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా చాలా అంశాలపై చర్చ జరుగుతోందని చెప్పుకొచ్చారు. ప్రజలకు హామీలు నెరవేరుస్తామని పార్టీలు మభ్య పెట్టవద్దని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా, రుణమాఫీ పూర్తిగా ఇచ్చినట్లు చెబుతూ చేతులు ఎత్తేస్తున్నారని మండిపడ్డారు. జర్నలిస్ట్‌ల కోసం ప్రభుత్వం ప్రత్యేక పాలసీని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు కూనంనేని సాంబశివరావు.

బీఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయొద్దని కూనంనేని సాంబశివరావు కోరారు. ఎయిర్ ఇండియా ప్రమాదంలో మరణించిన వారికి సంతాపం తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై కేంద్రం ప్రభుత్వం పెయిల్ అయిందని విమర్శించారు. మాజీ సీఎం ఈ ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమని అన్నారు. ఆర్థికంగా జర్మనీని దాటినట్లు చెబుతూ కేంద్రం అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను మభ్య పెడుతోందని ధ్వజమెత్తారు. అనేక మంది చాలీచాలని జీతాలతో అర్ధాకలితో చాలామంది ఉన్నారని చెప్పారు కూనంనేని సాంబశివరావు.

విద్య, వైద్యపరంగా మనం 126వ స్థానంలో ఉన్నామని కూనంనేని సాంబశివరావు వివరించారు. ప్రజలను చైతన్యం చేయడంలో సీపీఐ తన కర్తవ్యాన్ని నిర్వహిస్తోందని ఉద్ఘాటించారు. డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో శతాబ్ది ఉత్సవాలను 5లక్షల మందితో నిర్వహిస్తామని ప్రకటించారు. కేంద్రప్రభుత్వం ఉగ్రవాదులతో చర్చల కోసం సిద్ధంగా ఉన్నది కానీ నక్సలైట్లతో చర్చలకి ఎందుకు ముందుకు రావడం లేదని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రశ్నల వర్షం కురిపించారు.

# బెదిరింపు కాల్స్ నాకు వస్తే పట్టించుకోరా..?

గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ పోలీసులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా మంగళ్ హాట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐకి రాసిన లేఖలో ఇలా రాసుకొచ్చారు.. బెదిరింపు కాల్ గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల విజయ లక్ష్మీకి వస్తే ఇమీడియట్ గా ఆ ఫోన్ చేసిన వ్యక్తికి అరెస్టు చేస్తారు.. కానీ, ఒక్క సిట్టింగ్ ఎమ్మెల్యేకి బక్రీదు పండగ కంటే ముందు నుంచి ఇప్పటి వరకు వందల ఫోన్ కాల్స్.. వేరే వేరే నంబర్ల నుంచి బెదిరింపు కాల్ వస్తే మాత్రం ఒక్క ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు ఆలోచన చేస్తున్న పోలీస్ అధికారులు అని మండిపడ్డారు.

అయితే, పార్టీ మారి కాంగ్రెస్ లోకి వచ్చిన మేయర్ గద్వాల విజయలక్ష్మీకి ఎవరన్నా ఫోన్ చేస్తే బెదిరిస్తే ఆయనకి అరెస్టు చేస్తారు.. మాకు ఫోన్ చేసి బెదిరిస్తున్న ఆ వ్యక్తికి అరెస్టు చేయరా అని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. ఇలా చేయడం దేని సంకేతం.. అంటే, నేను బిజెపిలో ఉన్నందు కేనా ఈ చిన్నచూపు చూస్తున్నారు పోలీసు అధికారులు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వందల కోటి రూపాయలు పెట్టి పోలీస్ కమాండ్ కంట్రోల్ కట్టారు కదా.. అది టైం పాస్ గురించి కట్టారా అని మండిపడ్డారు.

# రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే కేటీఆర్‌కు నోటీసులు - ఎమ్మెల్సీ కవిత

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ పార్టీలో సీఎం రేవంత్ రెడ్డి కోవర్టులు ఉన్నారంటూ కేటీఆర్ ఇన్ డైరెక్ట్‌గా కవితకు కౌంటర్ ఇచ్చారు.

పార్టీలో కేసీఆర్ మాత్రమే తనకు నాయకుడిని కవిత.. ఎవరైనా సరే పార్టీ విషయాలను అంతర్గంగా చర్చించాలని కేటీఆర్ పరస్పరం కామెంట్లు చేసుకున్నారు. దీంతో అన్నాచెల్లెలకు చెడిందని.. త్వరలోనే కవిత బీఆర్ఎస్ నుంచి బయటికొచ్చి సొంత దుకాణం పెడుతుందంటూ పొలిటికల్ సర్కిల్స్ లో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది.

కానీ గత కొద్ది రోజులుగా కవిత సెలెంట్ అయ్యారు. కేసీఆర్ కాళేశ్వరం విచారణకు హాజరైన రోజు ఆమె ఎర్రవెల్లి ఫామ్ హౌస్?కు వెళ్లి తండ్రికి మద్దతుగా నిలిచారు. తాజాగా కేటీఆర్‌కు ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఏసీబీ నోటీసులు ఇవ్వడాన్ని కవిత తీవ్రంగా ఖండించడంతో.. అన్నాచెల్లెల మధ్య ఇప్పటికైతే కోల్డ్ వార్ ఖతమైనట్లే కనిపిస్తోంది.

# కేసీఆర్‌ను విచారణకు ఎందుకు పిలవకూడదు..

బీఆర్ఎస్ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు , ఆయన కుమారుడు కేటీఆర్ పై కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గజ్జల కాంతం కామెంట్స్ చేశారు. శుక్రవారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ తెలంగాణ జాతి పిత కాదని, కేసీఆర్‌ని విచారణకు ఎందుకు పిలవకూడదని ప్రశ్నించారు. నీతి మంతులు అయితే విచారణ ఎదుర్కోవాలన్నారు.




బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరో సారి పిచ్చిపిచ్చిగా మాట్లాడితే ఆయన ఇల్లు ముట్టడిస్తామని గజ్జల కాంతం అన్నారు.

**అవినీతి జరిగిందని తెలిసే విచారణకు..**

రాష్ట్ర ముఖ్యంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన రోజే కాళేశ్వరంపై విచారణ చేయిస్తామని మాట ఇచ్చారని, పీసీసీ చీఫ్‌గా ఉన్నపుడే రేవంత్ రెడ్డి కాళేశ్వర ప్రాజెక్టులో జరిగిన అవినీతిని బయట పెట్టారని అన్నారు. బీఆర్ఎస్ అవినీతి భరింలేకనే రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. అధికారులు, చీఫ్ ఇంజనీర్లను విచారణ చేసిన తర్వాతే అవినీతి జరిగిందని కమిటీ నిర్ధారించి కేసీఆర్‌ను విచారణకు పిలిచిందన్నారు.

**కాళేశ్వరం ప్రాజెక్ట్ మీ అబ్బా జాగీరా..**

కాళేశ్వరం ప్రాజెక్ట్ మీ అబ్బా జాగీరా.. అని గజ్జల కాంతం ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల సొమ్ముతో కట్టిన ప్రాజెక్ట్ కాళేశ్వరమని.. ప్రాజెక్టులో అవినీతి జరిగిందని అధికారులు చెబుతున్నారని.. దీనిపై బీఆర్ఎస్ నాయకులు నీతి పరుల్లా మాట్లాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని అన్నారు. తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకొని కేసీఆర్ ఫ్యామిలీ అవినీతి చేశారని ఆయన ఆరోపించారు. హైదరాబాద్ చుట్టూ పక్కల 30 వేల ఎకరాల భూములు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత బినామీల పేర్లపై ఉన్నాయని గజ్జల కాంతం ఆరోపించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



మోత్కూర్ ,13 జూన్ (క్రాంతి న్యూస్ ):నిరుపేద కుటుంబానికి చెందిన కుంచం నవీన్ సీఎంఆర్ఎఫ్ ద్వారా 60,000 వేల చెక్కును అందజేత.యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన కుంచం నవీన్ తండ్రి వెంకన్న కి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 60000 వేల చెక్కును శుక్రవారం చెక్కును స్థానిక మాజీ ఎంపీటీసీ ఎలుగు పార్వతమ్మ యాదయ్య పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చింత చంద్రయ్య ఎలుగు కోటిలింగం నోముల సాయిలు దేవసరి వెంకన్న ఎలుగు ఐలయ్య వలపు యాదయ్య జక్క యాదయ్య కత్తుల చంద్రయ్య ఒరుస్ చంద్రయ్య మామిడి అంజయ్య ముక్కెర్ల రవి జిట్ట ముత్యాలు వల్లపు యాదయ్య నాయిని మల్లయ్య ముక్కెర్ల మల్లేష్ బొడ్డు మచ్చగిరి బాతుక రాములు గొలుసల వెంకటేష్ చింత సైదులు ఘనంగాని పాండు ,తుంగతుర్తి యువజన కాంగ్రెస్ నాయకులు తొంట నరేందర్ ముక్కెర్ల మత్స్యగిరి ఎడుమేకల నరేందర్ ముక్కెర్ల యశ్వంత్ కుటుంబ సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# మోత్కూరులో చెత్త సేకరణ పై అవగాహన ర్యాలీ




మోత్కూర్ 13జూన్ (క్రాంతి న్యూస్): వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మోత్కూరు పురపాలక సంఘ పరిధిలోని 5వ వార్డులో తడి చెత్త, పొడి చెత్త, వేరు వేరు చేసి సేకరించాలని పురపాలక కమిషనర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ సతీష్ కుమార్ మాట్లడుతూ పట్టణ ప్రజలు తడి, పొడి, చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికే అప్పగించినప్పుడు చెత్త నిర్వహణ సమర్ధవంతంగా జరుగుతుందని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా మార్చడంలో ప్రతి పౌరుడి సహకారం అవసరం వుందని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రవణ్, శానిటేషన్ సూపర్వైజర్ వీరస్వామి, ఆర్పీలు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్ సాధించిన మంథని కరాటే విద్యార్థులు




మంథని,13 జూన్ (క్రాంతి న్యూస్ ): పట్టణానికి చెందిన జె కె షోటో ఖాన్ విద్యార్థులు జాతీయ స్థాయిలో బ్లాక్ బెల్ట్ సాధించినట్లు కరాటే మార్షల్ అకాడమీ పెద్దపెల్లి జిల్లా జే కే ఏ ట్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ కొండ నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 11న జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలలో మంథనికి చెందిన వడ్లకొండ శ్రీనిత, నల్లవెల్లి నిక్షేప్ సాయి, పొట్ల శ్రావణ్ కుమార్, రంగు శ్రీ చరణ్, ఆరేపల్లి అర్జునాదిత్యలు విద్యార్థులు ప్రతిభ చాటి బ్లాక్ బెల్ట్ సాధించారు. బ్లాక్ బెల్ట్ పొందిన విద్యార్థులను సీనియర్ కరాటే మాస్టర్ పర్ష బక్కయ్య, శంకర్ గౌడ్ లు అభినందించారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



సుల్తానాబాద్ ,13 జూన్ (క్రాంతి న్యూస్ ): ప్రైవేట్ విద్యా సంస్థల కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని, అనేక వసతి సౌకర్యాలు కల్పిస్తుందని జిల్లా విద్యాధికారి మాదవి అన్నారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం డీఈవో మాట్లాడుతు పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపడ్డాయని, ప్రభుత్వం శ్రద్ధతో పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. బోధన పరికరాలు సమకూర్చడమే కాకుండా ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయులచే బోధన అందిస్తున్న విషయాన్ని తల్లిదం డ్రులు మరవరాదన్నారు. మంచి విద్య, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫారమ్స్ అందిస్తూ నాణ్యమైన భోజనం సమకూరుస్తున్నామన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిం చాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అందించారు. గర్రెపల్లి ఫ్రీ ప్రైమరీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఫర్నీచర్ లైబ్రరీ బుక్స్ ప్రొజెక్టర్‌ను ప్రారంభించారు. ఎంఈవో ఆరేపల్లి రాజయ్య మాట్లాడుతు బడిబాటలో ప్రభుత్వ పాఠశాలల వసతి, సౌకర్యాల గురించి తెలుపుతూ అడ్మిషన్లను పెం చుతున్నామన్నారు. గర్రెపల్లిలోని గొల్లవాడ ప్రభుత్వ స్కూల్లో కూడా అక్షరాభ్యాసం చేశారు. హెచ్ఎం వాణి, శ్రీనివాసరావు పాల్గొ న్నారు. ఐతరాజుపల్లి పాఠశాలలో కొత్తగా చేరిన వారికి గ్రామంలోని ఆలయంలో అక్షరాభ్యాసం చేయించారు. మాజీ సర్పంచ్ గుజ్జేటి వెంకన్న, మాజీ ఎంపీటీసీ భూమేష్, హెచ్ఎం కవిత, తిరుపతి రెడ్డి, శ్రీలత, జయ, రవీందర్, పర్శరాం పాల్గొన్నారు. హన్మాండ్లపల్లిలో జరిగిన కార్యక్రమంలో జయపాల్ పాల్గొన్నారు.

# క్షౌర వృత్తిదారుల సమస్యలపై జూన్ 17న చలో ఇందిర పార్క్

-ఉచిత కరెంటు పెండింగ్ బిల్లులు వెంటనే ప్రభుత్వం చెల్లించాలని కోరుతూ జరిగే ధర్నాను జయప్రదం చేయండి...

-వేముల బిక్షం జిల్లా వర్క్ ప్రెసిడెంట్




మోత్కూర్ ,13 జూన్ (క్రాంతి న్యూస్ ): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలో తెలంగాణ క్షౌరవృతిదారుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా క్షౌరవృతిదారులకు ప్రభుత్వం ఉచిత కరెంటు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ,ఎల్టి 2 కేటగిరీ నుండి ఎల్టి 4 కేటగిరిగా మార్చాలని కోరుతూ.. కోరుతూ ఈ నెల జూన్ 17న ఇంద్ర పార్క్ ముందు జరిగే ధర్నాలో క్షౌరవృత్తిదారులందరూ పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు మోత్కూర్ మండలంలో అంబేద్కర్ చౌరస్తాలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ వృత్తిదారులకు (సెలూన్ షాపులకు )200 యూనిట్లు ఉచితంగా అందించిన గత ప్రభుత్వం ఈ ప్రభుత్వంలో ఇప్పటివరకు పెండింగ్లో బిల్లులు చెల్లించకుండా కరెంట్ అధికారులు వృత్తిదారులను వేధిస్తున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేసి బిల్లులు చెల్లించాలని కోరారు..

వృత్తిదారులకు ప్రభుత్వమే ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని, 50 సంవత్సరాలు నిన్న క్షౌర వృత్తి దారులకు వృద్ధాప్య పింఛను అందించాలని కోరారు..

ఈ కార్యక్రమంలో చేతి వృత్తి దారుల సంఘం మండల అధ్యక్షులు అన్నదాత రామలింగం మండల కోశాధికారి అన్నదాసు విద్యాసాగర్ అన్నం దాసు లింగం అన్నదాసు మత్స్యగిరి సురేష్ మచ్చ గిరి వెంకటేష్ గణేష్ నరేష్ స్వామి మల్లేష్ మణికంఠ రాములు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎంపీ డికెఅరుణ కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ జిల్లా నాయకురాలు రాజపురోహిత్ సంగీత



పరకాల,13 జూన్ (క్రాంతి న్యూస్ ): ఇటీవలే ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టెటివ్ కమిటీ తెలంగాణ ఛైర్ పర్సన్ గా ఎంపికైన మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యులు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు శ్రీమతి డీకే అరుణ. హనుమకొండ జిల్లా పర్యటనలో భాగంగా మర్యాదపూర్వకంగా వారిని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన హన్మకొండ జిల్లా బిజెపి నాయకురాలు సంగీత . ఈ సందర్భంగా డీకే అరుణ గారు సంగీత గారితో మాట్లాడుతు 11ఏండ్ల నరేంద్ర మోడీ గారి పాలన మరియు అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరియు ముఖ్యంగా మహిళలుకు తెలియజేసి అందేలా చూడాలి అని సూచించారు

# పులిగిల్ల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బడిబాట అక్షరాభ్యాసం




పరకాల,13 జూన్ (క్రాంతి న్యూస్ ): అక్షరాభ్యాసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఒకటో తరగతిలో అడ్మిషన్ పొందిన విద్యార్థులు అంగన్వాడి టీచర్లు మరియు విద్యార్థులు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఆదిలక్ష్మి పూజ చేస్తూ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులందరూ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలందరూ ప్రతిరోజు బడికి రావాలని మంచిగా చదువుకుంటూ అన్ని రంగాలలో రాణించాలని కోరుకోవడం జరిగింది .సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ ఈరోజు ఉపాధ్యాయులచే అక్షరాభ్యాసం పొందిన విద్యార్థులు సమాజంలో గౌరవప్రదమైన స్థాయికి వెళ్లాలని ఆశించారు. పులిగిల్ల గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని సూచించడం జరిగింది. అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలని కోరడం జరిగింది అక్షరాభ్యాసన కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పబ్బ సరిత ,ఉపాధ్యాయులు ఉమా, కవిత, ఆదిలక్ష్మి, ప్రదీప్ ,రాజేష్ ,అంగన్వాడి సెంటర్ టీచర్లు రాజేశ్వరి, హేమలత, సూర్య కళ ,విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాభిమానులు పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించడం జరిగింది. కార్యక్రమానంతరం బాలసభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు పాటలు అభినయ గేయాలు కథలు డాన్సులు వంటి సాంస్కృతిగా కార్యక్రమాలతో సంతోషంగా గడపడం జరిగింది పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యా అభిమానులు అభినందించడం జరిగింది.

# అహ్మదాబాద్ విమానం ప్రమాదానికి గురికావడం చాలా బాధాకరం

## కొండు బానేష్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రైతు సంఘం




మంచిర్యాల,13 జూన్ (క్రాంతి న్యూస్ ): విమాన ప్రమాదంలో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రకటనలో దిగ్భంతి ని వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ లో నిన్న జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటనకు విచార వ్యక్తం చేస్తూ ప్రమాదంలో మరణించిన మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ప్రమాదంలో 169 మంది భారతీయుడు 53 మంది ఇంగ్లాండ్ పౌరులు 1. కెనడియన్ మంది విమాన సిబ్బంది అదేవిధంగా విమానం కుప్పకూలిన ప్రాంతంలో 20 మంది మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జరిగిన ఘటనపై కేంద్రం తక్షణమే చర్యలు తీసుకొని బాధితుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు




## తిరుమల లడ్డూ తింటుంటే నోట్లో గాయమైందన్న తెలంగాణ భక్తుడు..



తిరుమల ,13 జూన్ (క్రాంతి న్యూస్ ):తిరుమల పేరు చెప్తేనే గుర్తొచ్చేవి ముఖ్యంగా రెండే రెండు. ఒకటి శ్రీవారు, రెండు తిరుమల లడ్డూ . ఇక తిరుమల లడ్డూకు ఉన్న విశిష్ఠత, రుచి.. మరెక్కడా దొరకదు అంటే నమ్మక మానదు. తిరుమల లడ్డూ కోసం చాలా మంది ఎదురుచూస్తూ ఉంటారు. అందుకే తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని వివిధ రాష్ట్రాలకు పంపిస్తూ ఉంటుంది. ఇక అలాంటి పవిత్రమైన లడ్డూ గురించి సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారంపై టీటీడీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తిరుమల శ్రీవారి లడ్డూ గురించి జరుగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించింది. తెలంగాణకు చెందిన ఓ భక్తుడు.. తిరుమల లడ్డూ తిని గాయపడ్డాడని వస్తున్న వదంతులు అసత్యమని తేల్చి చెప్పింది. ఈ సందర్భంగా అసలు జరిగింది ఏంటి అనేది టీటీడీ అధికారులు వివరించారు.

తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాకు చెందిన నవీన్ కుమార్ అనే వ్యక్తి.. తిరుమల లడ్డూపై చేస్తున్న ఆరోపణలను టీటీడీ ఖండించింది. అతడు చెప్పేవన్నీ అబద్ధాలేనని తేల్చి చెప్పింది. ఈనెల 8వ తేదీన తిరుమల క్షేత్రానికి వెళ్లిన నవీన్ కుమార్.. లడ్డూ ప్రసాదం తింటుండగా.. తనకు నోట్లో గాయమైందని ఆరోపణలు చేశాడు. అయితే దీనిపై వెంటనే స్పందించిన టీటీడీ సిబ్బంది.. నవీన్ కుమార్‌ను హుటాహుటిన తిరుమలలోని అశ్విని ఆస్పత్రికి అంబులెన్స్‌లో తీసుకెళ్లారు. అనంతరం అక్కడ అతనికి వైద్య పరీక్షలు చేశారు. ఆ తర్వాత స్విమ్స్‌లో కూడా మెడికల్ టెస్ట్‌లు నిర్వహించారు.

అయితే అతడిని పూర్తిగా పరిశీలించిన డాక్టర్లు అసలు విషయం చెప్పడంతో అంతా అవాక్కయ్యారు. నవీన్ కుమార్ లడ్డూ ప్రసాదం తింటుండగా.. తన నాలుకను తానే కొరుక్కున్నాడని.. దీంతో అతని నాలుకకు చిన్న గాయం అయిందని మెడికల్ రిపోర్టులు చూసి డాక్టర్లు తేల్చారు. అయినా టీటీడీ నుంచి పరిహారం పొందేందుకు కావాలనే నవీన్ కుమార్.. తిరుమల లడ్డూ ప్రసాదంపై సోషల్ మీడియాలో అబద్ధపు ఆరోపణలు చేస్తున్నాడని టీటీడీ అధికారులు వెల్లడించారు. అయితే లడ్డూ గురించి అతడు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని తాజాగా ఒక ప్రకనట విడుదల చేశారు. తిరుమల శ్రీవారి భక్తులను గందరగోళానికి గురిచేసేలా.. కావాలని దురుద్దేశపూరితంగా ఇలాంటి ఆరోపణలు చేస్తున్న నవీన్ కుమార్‌పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆ ప్రకటనలో వెల్లడించింది.

## ఇక పై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం అమలు..




ఆంధ్రప్రదేశ్ ,13 జూన్ (క్రాంతి న్యూస్ ):ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. ప్రతి కుటుంబానికి విద్యా భద్రతకు భరోసా కల్పించేందుకు శ్రీకారం చుట్టింది ఏపీ సర్కార్. ఈ సందర్భంగా విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మీడియా సమావేశం నిర్వహించారు. లోకేష్ మాట్లాడుతూ.. తల్లికి వందనం ద్వారా 67,27,624 మంది విద్యార్థుల తల్లుల అకౌంట్లలో జమ చేశాం.. అర్హులు ఎంత మంది ఉన్నా నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.. సాంకేతిక సమస్యలతో నిధులు జమ కాకపోతే వాట్సాప్ కంప్లయింట్ ద్వారా దానిని పరిష్కరిస్తామన్నారు.

గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం 42లక్షల మంది పిల్లలకు మాత్రమే నిధులు ఇచ్చారు.. 2శాతం మంది తల్లుల అకౌంట్ ఇనాక్టివ్ ఉంది.. వారిని మెసేజ్ ద్వారా అప్రమత్తం చేశాం.. డాక్టర్ సర్వే పల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర ద్వారా పిల్లలకు స్కూల్ కిట్ అందజేత.. ఇక పై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంలో సన్నబియ్యం అమలు.. వన్ క్లాస్ వన్ టీచర్ అనే నినాదంతో ముందుకు వెళ్తున్నాం.. ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా కరెంట్ సరఫరా.. జూన్ 25 లోగా తల్లికి వందనం డబ్బులు జమ అవుతాయని అన్నారు.

## 'సుప్రీం ఆదేశాలు వారికి చెంపపెట్టు'.. మాజీ సీఎం సంచలన వ్యాఖ్యలు



ఏపీ ,13 జూన్ (క్రాంతి న్యూస్ ): ఏపీ సీఎం చంద్రబాబు పై మాజీ సీఎం వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. రాజధాని మహిళలపై అసభ్య వ్యాఖ్యలు కేసులో కొమ్మినేనికి జస్టిస్ పీకే మిశ్రా ధర్మాసనం బెయిల్ మంజూరు చేసింది. ఆయనను వెంటనే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయం పై ఏపీ వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ స్పందించారు.

సుప్రీంకోర్టు ఆదేశాలు సీఎం చంద్రబాబుకు పెద్ద చెంపపెట్టు అంటూ మాజీ సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు గట్టిగా బుద్ధి చెప్పింది. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు ఈ అరెస్టు తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ముదావహం. అమరావతి నిర్మాణం పేరిట వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో ముఠాతో కలిసి సీఎం చంద్రబాబు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు.

అబద్ధాలు, మోసాలతో కూడిన పాలన నుంచి మళ్లించడానికి, తాను చేయని వ్యాఖ్యలను కొమ్మినేనికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారని వైఎస్ జగన్ ఆరోపించారు. వాటిని పట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారని, ఆస్తులను ధ్వంసం చేశారని ఆయన మండిపడ్డారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని సాక్షి మీడియా యూనిట్ ఆఫీసులమీద, కార్యాలయాలమీద అరాచకంగా దాడులు చేయించారు. మీడియా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు.

సీఎం చంద్రబాబు తన తప్పును తెలుసుకోకుండా ఇంకా ఆ వ్యాఖ్యలను వైసీపీకి, సాక్షి మీడియాకు ఆపాదిస్తూ జుగుప్సాకరంగా నిన్న మాట్లాడ్డంతోనే ఆయన రాజకీయ లబ్ధి కోసం ఈ కుట్ర పన్నారని అర్థం అవుతుందని వైఎస్ జగన్ అన్నారు. విశ్లేషకుడు వ్యాఖ్యలతో యాంకర్‌గా వ్యవహరించిన కొమ్మినేనికి ఏం సంబంధం అంటూ శుక్రవారం సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ సీఎం చంద్రబాబు కుట్రను ఎండగట్టింది అంటూ మాజీ సీఎం జగన్ ట్విట్టర్ వేదికగా వ్యాఖ్యానించారు.

## అవినీతి గిన్నిస్ బుక్‌లో వారి పేర్లు కచ్చితంగా ఉంటాయి..!



రావులపాలెం ,13 జూన్ (క్రాంతి న్యూస్ ):అవినీతిలో రెండవ స్థానంలో ఉన్న బండారు సత్యానందరావు మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.. కొత్తపేట నియోజకవర్గం పరిధిలో బండారు సత్యానందరావు, బండారు శ్రీనివాస్ కలిసి పెట్టిన అవినీతి పిరమిడ్ ఇసుక కొండలు చూస్తే ఎవరు అవినీతి చేస్తున్నారన్నది ప్రజలకి తెలుస్తుందని ఆరోపించారు. బండారు బ్రదర్స్ అవినీతిని రుజువు చేయడానికి నేను సిద్ధం ఉన్నానని, అవినీతికి పాల్పడలేదని వాడపల్లి వెంకటేశ్వర ఆలయంలో ప్రమాణం చేసి చెప్పగలరా? అంటూ జగ్గిరెడ్డి సవాల్ చేశారు. బెల్ట్ షాపుల్లో మీరు వసూలు చేసే బీటాక్స్ గురించి ప్రజలందరూ మాట్లాడుకుంటున్నారని విమర్శించారు.

రావులపాలెంలో మీడియాతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి.. అవినీతి గిన్నిస్ బుక్ లో బండారు బ్రదర్స్ పేర్లు కచ్చితంగా ఉంటాయని వ్యాఖ్యానించారు. 8వ వింతగా కొత్తపేట నియోజకవర్గంలో బండారు బ్రదర్స్ పెట్టిన పిరమిడ్ ఇసుక కొండలకు కచ్చితంగా పేరు వస్తుందని అన్నారు. బండారు బ్రదర్స్ లో బ్రహ్మానందం ఎవరో.. అలీ ఎవరో మీరే చెప్పాలని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో ప్రజలపై జరిగిన అక్రమాలకు అన్యాయాలకు మీరు నిన్న విజయోత్సవ ర్యాలీ జరుపుకున్నారా? అంటూ ఎద్దేవా చేశారు.. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన అమ్మఒడిగాని, చేయూతగాని, కాపు నేస్తం గాని, చంద్రబాబు ఇస్తే మీరు ఏ పండగ అయినా చేసుకోండి పర్వాలేదు అన్నారు. కానీ, చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పథకం గురించి రాష్ట్ర ప్రజలను మళ్లీ మోసం చేస్తున్నారని ఆరోపించారు అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి..

## ఈ నెల 23 నుంచి కూటమి ప్రభుత్వ తొలి అడుగు విజయ యాత్ర



అమరావతి ,13 జూన్ (క్రాంతి న్యూస్ ): ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఈనెల 23 నుంచి నెల రోజులపాటు ఇంటింటికీ 'తొలి అడుగు' విజయ యాత్ర కార్యక్రమం నిర్వహించబోతోంది. ఈ నేపథ్యంలో టీడీపీ సంస్థాగత కమిటీలు త్వరగా పూర్తి చేయాలని.. పార్టీ కోసం పని చేసేవారికి చోటు కల్పించాలని నాయకులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. జులైలో పార్టీ నేతలు, కార్యకర్తలకు నాయకత్వ శిక్షణా శిబిరాలు నిర్వహించాలని తలపెట్టారు. ఇకపై ఎమ్మెల్యేలు ప్రతి రోజూ పార్టీకి కొంత సమయం కేటాయించాలని టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశించారు.

ఈనెల 21వ తేదీన లక్ష చోట్ల నిర్వహించే యోగా డే సన్నాహక కార్యక్రమంలో పాల్గొనాలని పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. తల్లికి వందనం నిధులు విడుదలతో సర్వత్రా సంతృప్తి వ్యక్తమవుతున్న నేపథ్యంలో వచ్చే వారమే అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తామని కూడా సీఎం చంద్రబాబు తెలిపారు. ఒకే నెలలో రెండు సూపర్-6 పథకాలు అమలు చేసి చూపిస్తున్నామన్నారు సీఎం చంద్రబాబు. ఈ సందర్భంగా టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతలు, గ్రామస్థాయి కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్స్‌లో పాల్గొని సీఎం చంద్రబాబు నాయుడు కీలక సూచనలు చేశారు.


## శ్రీవారి ప్రసాదాల రుచి, నాణ్యత బాగా పెరిగింది..

### నిర్మాత సురేష్ బాబు ప్రశంసలు.



తిరుమల ,13 జూన్ (క్రాంతి న్యూస్ ):శ్రీవారి ప్రసాదాల రుచి, నాణ్యత బాగా పెరిగిందని కితాబిచ్చారు టాలీవుడ్ నిర్మాత సురేష్ బాబు.. కుటుంబసభ్యులతో కలసి శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసిన దగ్గుబాటి సురేష్ బాబు.. ఈ రోజు వీఐపీ బ్రేక్ దర్శనంలో కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు సురేష్ బాబు.. శ్రీవారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు ఆశీర్వదించగా.. అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన నిర్మాత సురేష్ బాబు.. నడకదారులు మంచి ఏర్పాట్లు చేశారని.. భద్రతాపరంగా భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసారన్న సురేష్ బాబు, ప్రస్తుతం తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సినిమా షూటింగ్ జరుగుతుందని వెల్లడించారు టాలీవుడ్ నిర్మాత దగ్గుబాటి సురేష్ బాబు.. ఇక, శ్రీవారి దర్శనం అనంతరం బయటకు వచ్చిన సురేష్‌బాబుతో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు భక్తులు, టీటీడీ సిబ్బంది పోటీపడ్డారు..

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం అండగా ఉంటుంది: తంబిదురై




తిరుపతి ,13 జూన్ (క్రాంతి న్యూస్ ):ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రాజ్యసభ అధ్యయన కమిటీ ఛైర్మన్ తంబిదురై అన్నారు. తిరుపతిలోని తాజ్ హోటల్లో జాతీయ రహదారులు, పర్యాటక, పౌరవిమానయాన, బొగ్గు గనులు, ఆర్థిక, పెట్టుబడుల శాఖలకు సంబంధించిన అంశాలపై రాజ్యసభ అధ్యయన కమిటీ సమీక్షించింది. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన పలు పెండింగ్ ప్రాజెక్టులు, నిధుల విడుదల తదితర అంశాలను రాజ్యసభ ఛైర్మన్‌కు నివేదించి త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తామని తంబిదురై అన్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో ప్రాజెక్టుల పురోగతికి, జాతీయ రహదారులు తదితర అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తంబిదురై అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ శాఖల అధికారులు, కెనరా బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో చనిపోయిన వారికి సంతాపం తెలిపారు.

## గంట కళావతి ఆధ్వర్యంలో ఏఎంసీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి జన్మదిన వేడుకలు



పరకాల,13 జూన్ (క్రాంతి న్యూస్ ): పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు బండి సారంగపాణి జన్మదిన వేడుకలు పరకాల పట్టణంలోని డి రెస్టారెంట్ లో శుక్రవారం ఘనంగా బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మహిళా నాయకులు ఆయన కు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో వీర్ల పాప, జి. రజిత, దాసరి పద్మ, వసంత, రాణి, రాసూల, ఉమ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర కమిటీ అధ్యక్షులు డా. రాజేశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి అంతోటి నాగేశ్వరరావు కేంద్ర కమిటీ సభ్యులు ఎరుగురాల శ్రీనివాస్ ఆదేశాల మేరకు



స్థానిక పెద్దపెల్లి జిల్లా రామగుండం ఏరియా లో శుక్రవారం రోజున అనగా 13/06/2025 రోజున ఎస్సీ , ఎస్టి ఉద్యోగస్తుల సంఘం Reg no:140/2018 కేంద్ర కమిటీ అధ్యక్షులు డా. రాజేశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి అంతోటి నాగేశ్వరరావు కేంద్ర కమిటీ సభ్యులు ఎరుగురాల శ్రీనివాస్ ఆదేశాల మేరకు అర్ జి 3 అడ్రియాల ఏరియా ఉపాధ్యక్షుడు బత్తుల శంకర్ మరియు శాఖ కార్యదర్శి ఐరెనీ ఉదయ్ కుమార్ మరియు భాస్కరరాజు శంకర్ దయాల్ శర్మ సోషల్ మీడియా ఆర్గనైజేషన్ సెక్రటరీ కాంపల్లి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఓసీ పీ లో జూనియర్ అసిస్టెంట్ గా పైగా. శైలజ ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంఘం బ్రాంచ్ ఆర్గనైజర్ సెక్రటరీ గా నియమించడం జరిగింది

## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకుడిగా ఏకు రవికుమార్ ఏకగ్రీవ ఎన్నిక



పరకాల (జూన్ 13 క్రాంతి న్యూస్ ) : హనుమకొండ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులుగా ఏకు రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగినది. శుక్రవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన జిల్లా 3వ మహాసభల్లో ఏకు రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు రవికుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ టిడబ్ల్యూజేఎఫ్ బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. పరకాల పట్టణానికి చెందిన ఏకు రవికుమార్ జిల్లా నాయకుడిగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పలు జర్నలిస్ట్ సంఘాల నాయకులు రవికుమార్ కు అభినందనలు తెలియజేశారు.

## అక్షరాభ్యాసం చేయించిన డివో



పరకాల,13 జూన్ (క్రాంతి న్యూస్ ): పరకాల మండలంలోని, ప్రాథమిక పాఠశాల, పరకాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా సాముహిక అక్షరాబ్యాసం మరియు ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారిని శ్రీమతి. డి. వాసంతి ముఖ్యతిదిగ హాజరైనారు. విశేష అతిథులుగా జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న సెక్టోరియల్ అధికారి సుదర్శన్ రెడ్డి గారు, ఆర్డీఓ పరకాల నరసింహ, మున్సిపల్ కమిషనర్ పరకాల , మండల విద్యాశాఖాధికారిని . రమాదేవి , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, పరకాల శ్రీ. మధు పాఠశాల శ్రేయోభిలాషులు మాజీ కౌన్సిలర్ మార్క ఉమా దేవి రఘుపతి గౌడ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సి.అర్.పి లు , మండల విద్యావనరుల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అక్షరాభ్యాసం తర్వాత అతిధుల చేతుల మీదుగా పిల్లలకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫార్మ్ డిస్ట్రిబ్యూషన్ చేయటం జరిగినది.




## బడిబాట కార్యక్రమంలో విద్యార్థులకు అక్షరాభ్యాసం



వాంకిడి,13 జూన్ (క్రాంతి న్యూస్ ): మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆర్జుగూడ లో శుక్రవారం రోజున మండల విద్యాధికారి శివ చరణ్ కుమార్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు నటరాజ్ ప్రధానోపాధ్యాయురాలు ధర్మబాయి సీఆర్పీలు విజయబాబు సందీప్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఒకటవ తరగతి లో అడ్మిషన్ పొందిన ఐదుగురు విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీలో లక్ష్మి ఉష ఉపాధ్యాయులు శ్రీనివాస్ జగదీష్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జలపాతాలకు పర్యటక కేంద్రాలకు నిధులు కేటాయించాలి

### అభివృద్ధి చేయాలి

### జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారికి వినతి



వాంకిడి ,13 జూన్ (క్రాంతి న్యూస్ ): కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని జలపాతాలు మరియు పర్యాటక కేంద్రాలను అభివృద్ధి కొరకు నిధులుమంజూరు చేసి అభివృద్ధి చేయాలి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గేడం టికనంద్ గొడిసెల కార్తీక్ అన్నారు, జిల్లావ్యాప్తంగా చాలా జలపాతాలు పర్యాటక కేంద్రాలు ఉన్నాయి వాటికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేసి దాని ద్వారా పారాటకులు ఎక్కువమంది వచ్చే అవకాశం ఉంది మరియు జిల్లాకు ఎక్కువగా రాబడి పెరుగుతుంది అన్నారు కొంత అభివృద్ధి అవ్వటానికి అవకాశం ఉంటుంది అని అన్నారు, చింతల మాదాల జలపాతం ఉల్లిపిట్ట సంతుల గుండం మరియు గుండాల జలపాతం వాంకిడి మండలంలోని జలపాతాలు వాటితో పాటు పర్యటక కేంద్రాలు ఆడ ప్రాజెక్ట్ మర్లవాయి జోడేఘాట్ ప్రాణహిత ప్రాజెక్ట్ వంటివి జిల్లాలో ఉన్నాయని వాటిని అభివృద్ధి చెయ్యక చాలామంది పరాటకులు రావడానికి ఇబ్బంది పడుతున్నారు వర్షాకాలం కావున జలపాతాలను దృష్టిలో పెట్టుకొని త్వరలో మహిళల కొరకు ప్రత్యేక గదులు మరియు మూత్రశాలలు ఏర్పాటు చేసి పర్యటకులకు అన్ని విధాలుగ సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని మరియు జలపాతాల చుట్టూ ప్రత్యేక కంచెలు ఏర్పాటు చేయాలని కోరారు. అదనపు కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తాము వాటితో పాటు ప్రత్యేక నైట్ వాచ్మెన్ ఉండేటట్లు చూస్తాము అన్నారు మరియు జిల్లా ఫారెస్ట్ అధికారులుతో మాట్లాడి అభివృద్ధి చేసేలా చూస్తామని మరియు జిల్లా పోలీసు అధికారులతో మాట్లాడి ప్రత్యేక పర్యవేక్షణ ఉండేటట్లు చూస్తామని రాత్రిపూట వాచ్మెన్ ఉండేటట్లు చూస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గేడం టికనంద్ గోడిసెల కార్తీక్ జిల్లా ఉపాధ్యక్షురాలు చాపిడి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని ప్రతి ఒక్కరికి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల,13 జూన్ (క్రాంతి న్యూస్ ): జిల్లాలో నిరక్షరాస్యులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వయోజన విద్యాధికారి ఎ.పురుషోత్తం నాయక్, జిల్లా షెడ్యూల్డ్ కులముల సహకార సంస్థ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి సి.సి.లు, ఎ.పి.ఎం.లు, ఆపరేటర్లతో న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమం ద్వారా జిల్లాలో నిరక్షరాస్యులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. జిల్లాలో 15 సం?లపై బడిన 1 లక్షా 20 వేల మంది నిరక్షరాస్యులను గుర్తించడం జరిగిందని, కార్యక్రమం మొదటి విడతలో భాగంగా 30 వేల 600 మందిని అక్షరాస్యులుగా మార్చేందుకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని కాసిపేట మండలాన్ని ఎంపిక చేసి 100 శాతం అక్షరాస్యత మండలంగా మార్చడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఉల్లాస్ యాప్ ద్వారా ఈ నెల 20వ తేదీ లోగా నిరక్షరాస్యుల వివరాలను నమోదు చేయాలని, అక్షరాస్యులుగా మారిన వారికి ధృవీకరణ పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు. వయోజనులు చదువుకున్నట్లయితే పిల్లలకు విద్య అభ్యసించేందుకు ఆసక్తి పెరుగుతుందని, రైసింగ్ తెలంగాణ 2047లో భాగంగా న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, లక్ష్యాలను 100 శాతం సాధించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్య బోధనలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వాలంటీర్లు ఉల్లాస్ యాప్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, ఆ దిశగా సెర్ప్, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేసి అక్షరాస్యుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను ప్రారంభించిన మార్కెట్ డైరెక్టర్ జనగాని శివకృష్ణ గౌడ్



కమలాపూర్,13 జూన్ (క్రాంతి న్యూస్ ): హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని కానిపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ ఆదేశాల మేరకు మొట్టమొదటిగా వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ జనగాని శివకృష్ణ గౌడ్, నరెడ్ల లక్ష్మి, భర్త నరెడ్ల నరసింహారెడ్డి పేరు మీద వచ్చిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పనులను ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జనగాని శివకృష్ణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని పేదల అభ్యున్నతి కోసం, అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ అహర్నిశలు శ్రమిస్తున్న రని అన్నారు. పేద ప్రజల కల ఇల్లు అని ఆ కలను ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా కాంగ్రెస్ పార్టీ నిజం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజ్ కుమార్ గౌడ సంఘం అధ్యక్షుడు వడ్లకొండ సంతోష్ గౌడ్, ఉపసర్పంచ్ దబ్బేట అశోక్, నరెడ్ల లక్ష్మి , సీతారాంరెడ్డి, జనగాని చంద్రశేఖర్, జనగాని కరుణాకర్ ,తోకల విజయేందర్ రెడ్డి, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కమిషన్ చైర్మెన్ ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఇల్లందకుంట దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు



ఇల్లందకుంట,13 జూన్ (క్రాంతి న్యూస్ ): హైదరాబాదులో తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారదని మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానం చేసి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం యొక్క చిత్రపటం లడ్డు మరియు స్వామివారి ముత్యాల తలంబ్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మహిళా కమిషన్ చైర్మన్ ని ఒకసారి దేవస్థాన%శీ% దర్శనం కోసం రావాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్త గోడిశాల పరమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, ఎండీ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చదువుకొని భవిష్యత్ లో ఉన్నత స్థానంలో ఉండాలి

### నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే లభిస్తుంది

### అక్షరాభ్యాసం,నోటు బుక్స్, పాఠ్య పుస్తకాల పంపిణిలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు

వనపర్తి ప్రతినిధి,13 జూన్ (క్రాంతి న్యూస్ ): రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం అయిన సందర్భంగా పెద్దమందడి మండలం అల్వాల్ గ్రామంలోని ప్రాథమిక కోన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల గుమ్మానికి మామిడి ఆకులతో తోరణాలు కట్టి చిన్నారులకు స్వాగతం పలికారు.ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేపట్టేందుకు విద్యార్థులకు కొత్తగా అడ్మిషన్లు కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు ఎలాంటి ఫీజు లేకుండా అడ్మిషన్లు కల్పిస్తామని,ఏడాదికి ఉచితంగా రెండు జతల దుస్తులు,సన్న బియ్యంతో వండిన ఆహారాన్ని అందిస్తామని తెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే విద్యాబోధన ఉంటుందన్నారు. సరస్వతీదేవికి ప్రత్యేక పూజలను చేసి ప్రాథమిక పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు గ్రామ పెద్దలు పాల్గొని చిన్నారుల చేత అక్షరాలను దిద్దించి సామూహిక అక్షరభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ విద్యార్థులకు విద్య బంగారు భవిష్యత్తు అని, ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలను తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ,నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే లభిస్తున్నదని తెలిపారు.అనంతరంపిల్లలకు ఉచిత యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు,శ్రీనివాసులు, దర్గయ్య,రామకృష్ణ,పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అంగన్వాడీ టీచర్ రమాదేవి, వెంకట్ రాములు,నాగరాజు, ఓంకార్ రెడ్డి, అజ్గర్,లక్ష్మి,విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో బొప్పాయి పండ్లను తప్పనిసరిగా తినాల్సిందే..



హెల్త్ న్యూస్,12 జూన్ (క్రాంతి న్యూస్ ): బొప్పాయి పండ్లు మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. కానీ బొప్పాయి పండ్లను మనం వర్షాకాలంలో ఎక్కువగా తినాల్సి ఉంటుంది. బొప్పాయి పండ్లను తినడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. వర్షాకాలంలో ఈ పండ్లను తినాలా, వద్దా అని చాలా మంది సందేహిస్తుంటారు. కానీ ఈ పండ్లను ఈ సీజన్‌లోనే కచ్చితంగా తినాలని వైద్యులు సూచిస్తున్నారు. బొప్పాయి పండ్లలో అనేక ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. బొప్పాయి పండ్లలో పపైన్, కైమో పపైన్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి జీర్ణ రసాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. మనం తిన్న ఆహారంలో ఉండే ప్రోటీన్లు, కొవ్వులను జీర్ణం చేయడంలో ఇవి సహాయం చేస్తాయి. వర్షాకాలంలో మన జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. కానీ బొప్పాయి పండ్లను తింటే జీర్ణ వ్యవస్థను యాక్టివ్‌గా ఉండేలా చేయవచ్చు. దీంతో ఆహారం సులభంగా జీర్ణం అవడమే కాదు, గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం వంటి సమస్యలు తగ్గుతాయి.

**ఇన్ఫెక్షన్లకు చెక్..**

వర్షాకాలంలో ఫుడ్ పాయిజనింగ్ జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కానీ బొప్పాయి పండును తింటే ఫుడ్ పాయిజనింగ్‌ను నివారిస్తుంది. ఇందుకు కారణం అయ్యే బ్యాక్టీరియా, ఇతర క్రిములను నాశనం చేసే గుణాలు బొప్పాయి పండ్లలో ఉంటాయి. ఈ పండ్లను తింటే విరేచనాలు తగ్గుతాయి. పొట్టలో ఉండే నులి పురుగులు సైతం నశిస్తాయి. మలబద్దకం ఉన్నవారు బొప్పాయి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. విరేచనం సాఫీగా అవుతుంది. పేగుల్లో ఉండే మలం పూర్తిగా బయటకు వస్తుంది. బొప్పాయి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. విటమిన్ ఎ, విటమిన్ ఇ, ఫ్లేవనాయిడ్స్ తదితర యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఈ పండులో అధికంగా ఉంటాయి. ఇవి వర్షాకాలంలో సహజంగానే మనకు వచ్చే ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయం చేస్తాయి. ఈ సీజన్‌లో వచ్చే ఫ్లూ, దగ్గు, జలుబు వంటి ఇన్‌ఫెక్షన్లను తగ్గేలా చేస్తాయి. ఈ పండులోని విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచి వ్యాధులను తగ్గేలా చేస్తాయి. కనుక ఈ సీజన్‌లో బొప్పాయి పండ్లను విడిచిపెట్టకుండా తినాలని వైద్యులు సూచిస్తున్నారు.

**నొప్పులు, వాపులకు..**

బొప్పాయి పండ్లను తినడం వల్ల శరీరంలోని వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ పండ్లలో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి బొప్పాయి పండ్లు ఎంతగానో మేలు చేస్తాయి. బొప్పాయి పండ్లలో ఉండే విటమిన్లు ఎ, సి, ఇ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయం చేస్తాయి. వర్షాకాలం కారణంగా గాలిలో తేమ అధికంగా ఉంటుంది. దీంతో చర్మం డల్‌గా మారుతుంది. కొందరికి దురదలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు బొప్పాయి పండ్లను తింటుండాలి. లేదా వీటిని గుజ్జుగా చేసి ఫేస్ ప్యాక్‌లా కూడా ఉపయోగించవచ్చు. బొప్పాయి పండు ఫేస్ ప్యాక్‌ను వాడితే ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. మొటిమలు, మచ్చలు సైతం పోతాయి.

**బరువు తగ్గేందుకు..**

వర్షాకాలంలో తలెత్తే విరేచనాల సమస్య వంటి వాటి కారణంగా కొందరికి శరీరంలో ద్రవాలు త్వరగా బయటకు పోతాయి. అలాంటి వారు బొప్పాయి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. ఈ పండ్లలో ఉండే ఎంజైమ్‌లు జీవక్రియలను సరిగ్గా నిర్వహించడంలో సహాయం చేస్తాయి. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనే డైట్‌లో ఉన్నవారు బొప్పాయి పండ్లను రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. ఈ పండ్లలో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్లను రక్షిస్తుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే శుక్లాల సమస్య రాకుండా చూస్తుంది. బొప్పాయి పండ్ల గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల షుగర్ ఉన్నవారు ఈ పండ్లను తిన్నా షుగర్ లెవల్స్ పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ పండ్లను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఇలా బొప్పాయి పండ్లను వర్షాకాలంలో ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

# ఊపిరి ఆడట్లేదా..? అయితే లైట్ తీసుకోకండి..

హెల్త్ న్యూస్,12 జూన్ (క్రాంతి న్యూస్ ): ఊపిరి తక్కువగా రావడం ఒక్కోసారి గాలిలో ఆక్సిజన్ శాతం తక్కువగా ఉన్నప్పుడు.. జలుబు, దుమ్ము అలర్జీ, ఆస్తమా లాంటి సమస్యల కారణంగా కలగవచ్చు. అయితే ఇది తాత్కాలికమా లేదా దీర్ఘకాలికమా అనేది గుర్తించడం ముఖ్యం. ఆ అవగాహనతోనే మనం సరైన చర్యలు తీసుకోవచ్చు. వెంటనే ప్రయత్నించాల్సిన ఇంటి పరిష్కారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

నిటారుగా కూర్చోవడం.. శ్వాస ఇబ్బందిగా అనిపిస్తే వెంటనే నెమ్మదిగా నేరుగా కూర్చోవాలి. ఇది ఊపిరితిత్తులకు విశ్రాంతి ఇచ్చి శ్వాస ప్రక్రియను మెరుగుపరుస్తుంది.

లోతుగా శ్వాస తీసుకోవడం.. నెమ్మదిగా, దీర్ఘంగా శ్వాస తీసుకుని అదే విధంగా మెల్లగా వదిలేయండి. ఇది శ్వాస తీసుకోవడాన్ని సుగమం చేస్తుంది. నాడీ వ్యవస్థను ప్రశాంతంగా ఉంచుతుంది.

గోరువెచ్చటి నీరు తాగడం.. శరీరంలోని చలిని తగ్గించడంలో గోరువెచ్చటి నీరు మంచి సహాయంగా ఉంటుంది. ఇది శ్లేష్మాన్ని కరిగించి ఊపిరితిత్తులకు ఉపశమనం కలిగిస్తుంది.

గాలి ప్రసరణ ఉన్న ప్రదేశంలో ఉండండి.. తాజా గాలి అందే ప్రదేశంలో ఉండటం వల్ల శ్వాస తీసుకోవడం సులభంగా మారుతుంది. మూసివున్న గదుల్లో ఉండటం వల్ల మరింత అసౌకర్యం కలగవచ్చు.

ఒత్తిడిని తగ్గించడానికి చల్లటి నీటితో ముఖాన్ని కడగడం మంచిది. ఇది శరీర ఉష్ణోగ్రతను సమతుల్యం చేసి మానసిక స్థితిని ప్రశాంతంగా ఉంచుతుంది.

అవసరమైతే ఇన్హేలర్ వాడండి.. ఆస్తమా



లేదా ఇతర శ్వాస సంబంధమైన సమస్యలు ఉన్నవారు డాక్టర్ సూచనల ప్రకారం ఇన్హేలర్ వాడాలి. ఇది తక్షణ ఉపశమనం కలిగించడంలో సహాయపడుతుంది.

ఇంటి పరిష్కారాలతోనూ ఉపశమనం లేకపోతే.. అసలు కారణం అలర్జీ, గుండె సంబంధిత సమస్య లేదా శ్వాసనాళాల లోపమేనా అని నిర్ధారించడానికి వైద్యుడిని వెంటనే సంప్రదించాలి. ఆలస్యం ప్రాణాంతకంగా మారవచ్చు.

# నవ్వినప్పుడు బుగ్గల్ల సొట్టలు పడుతున్నాయా..? దీనికి శాస్త్రీయ కారణం ఏంటో తెలుసా..?

హెల్త్ న్యూస్,12 జూన్ (క్రాంతి న్యూస్ ): మన ముఖంలో ఉండే ముఖ్యమైన కండరాల్లో ఒకటి జైగోమాటికస్ మేజర్ కండరం .ఈ కండరం నవ్వేటప్పుడు బుగ్గలపై ఒత్తిడి సృష్టించి చర్మాన్ని లోపలికి లాగుతుంది. కొన్ని సందర్భాల్లో ఈ కండరం రెండు విభాగాలుగా విడిపోయి ఉండటంతో మధ్యలో ఖాళీ ఏర్పడి బుగ్గలపై సొట్టలా కనిపిస్తుంది. ఇదే సొట్టలు ఏర్పడే అసలు కారణం.




బుగ్గల సొట్టలు ఆరోగ్యపరంగా పెద్దగా ప్రభావం చూపించవు. వైద్య నిపుణుల మాటల ప్రకారం.. ఇవి తక్కువ స్థాయి కండరాల అభివృద్ధి కారణంగా ఏర్పడతాయి. కానీ ఇది శరీరానికి ఎటువంటి నష్టాన్ని కలిగించదు. కాబట్టి దీన్ని ఆరోగ్య సమస్యగా పరిగణించాల్సిన అవసరం లేదు.

బుగ్గల సొట్టలు చాలా సందర్భాల్లో వంశపారంపర్యంగా ఉంటాయి. అంటే తల్లిదండ్రుల్లో ఎవరికైనా ఇవి ఉంటే.. పిల్లలకూ వచ్చే అవకాశం ఉంటుంది. ఇది జన్యుపరమైన లక్షణం. కొందరిలో చిన్ననాటి నుంచే స్పష్టంగా కనిపిస్తే.. మరికొందరిలో కొంత వరకు అస్పష్టంగా కనిపించవచ్చు.

బుగ్గల సొట్టలు అందరిలోనూ ఉండవు. ఇవి ముఖ నిర్మాణం, కండరాల అమరిక, చర్మపు మందం లాంటి అంశాలపై ఆధారపడి కనిపిస్తాయి. కొంతమందికి బుగ్గలపై చర్మం తక్కువగా ఉండటం, ముక్కు నుండి బుగ్గల వైపుగా కండరాల ఆకృతి వేర్వేరుగా ఉండటం లాంటివి కారణాలు కావచ్చు.

బుగ్గల సొట్టలు శరీరానికి హాని కలిగించవు. ఇవి శరీరంలో చిన్న కండరాల భిన్నతల వల్ల ఏర్పడతాయి. దీన్ని అందానికి చిహ్నంగా కూడా భావించవచ్చు. మానసికంగా ఇది ఎవరికైనా ధైర్యాన్ని, ప్రత్యేకతను కలిగించవచ్చు. ఇది చికిత్స అవసరం లేని లక్షణం.

బుగ్గల సొట్టలు అనేవి కొందరు వ్యక్తుల ముఖాలపై కనిపించే ప్రత్యేక లక్షణం మాత్రమే. ఇది వంశపారంపర్యంగా వచ్చినా, కండరాల ఆకృతిలో తేడా ఉన్నా శరీరానికి ఏ మాత్రం హానికరం కాదు. పైగా ఇవి చాలా మందికి ఒక ఆకర్షణగా అనిపిస్తాయి. కాబట్టి బుగ్గల సొట్టలు ఉన్నవారు భయపడాల్సిన అవసరం లేదు.. వాటిని మీ ప్రత్యేకతగా స్వీకరించండి.



# క్రీడలు





## బ్లాక్ బ్యాండ్‌లతో బరిలోకి ఆసీస్, సౌతాఫ్రికా ఆటగాళ్లు..



స్పోర్ట్స్ న్యూస్,12 జూన్ (క్రాంతి న్యూస్ ): లార్డ్స్‌లోని ప్రతిష్ఠాత్మక క్రికెట్ మైదానంలో జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా జట్లు మానవత్వాన్ని చాటుకున్నాయి.

అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించేందుకు రెండు జట్ల ఆటగాళ్లు, మ్యాచ్ అధికారులు బ్లాక్ ఆర్మ్ బ్యాండ్‌లు ధరించి మైదానంలోకి అడుగుపెట్టారు. ఆట ప్రారంభానికి ముందు ఒక నిమిషం మౌనం పాటించి మృతులకు సంతాపం తెలిపారు.

గురువారం అహ్మదాబాద్ నుంచి లండన్ గ్యాట్విక్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్ లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే అహ్మదాబాద్‌లోని మేఘ్ నగర్ ప్రాంతంలో కూలిపోయింది. ఈ దురదృష్టకర సంఘటనలో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో 169 మంది భారత పౌరులు, 53 మంది బ్రిటిష్ పౌరులు, ఏడుగురు పోర్చుగీస్ పౌరులు, ఒక కెనడియన్ పౌరుడు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ఈ విషాద వార్త క్రికెట్ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మానవతా దృక్పథంతో, ఐసీసీ ఆదేశాల మేరకు WTC ఫైనల్ మూడవ రోజు ఆట ప్రారంభానికి ముందు ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా జట్లు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశాయి. ఈ సంఘటన ప్రపంచవ్యాప్తంగా సానుభూతిని రేకెత్తించగా, క్రీడా ప్రపంచం కూడా తమ వంతుగా మృతులకు నివాళులు అర్పించింది.

లార్డ్స్ మైదానంలో ఈ దృశ్యం భావోద్వేగంగా నిలిచింది. ఆటగాళ్లు తమ ఆట పట్ల నిబద్ధతను చూపుతూనే, మానవతా విలువలకు ప్రాధాన్యత ఇచ్చి, ఈ విషాదానికి నివాళులు అర్పించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ కఠిన సమయంలో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ఐసీసీ తెలిపింది.

మూడో రోజు ఆట పరిస్థితి..

మూడో రోజు ఆస్ట్రేలియా తన రెండో ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు కోల్పోయి 186 పరుగులు చేసింది. 144/8తో 3వ రోజు ఆట మొదలుపెట్టిన ఆసీస్ కొన్ని నిమిషాల్లోనే, లియాన్ రూపంలో వికెట్ కోల్పోయింది. కగిసో రబాడ లియాన్‌ను ఎల్బీడబ్ల్యు గా అవుట్ చేశాడు. మిచెల్ స్టార్క్ తన అద్భుత ఆటతీరుతో ప్రస్తుతం 44 పరుగులతో ఆసీస్ లీడ్‌ను మరింత ముందుకు తీసుకెళ్తున్నాడు. ప్రస్తుతం ఆసీస్ 260 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. చివరి వికెట్ కోసం సౌతాఫ్రికా బౌలర్లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

అంతకుముందు, ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 21 పరుగులకే ఆలౌట్ అయింది. కానీ, ఆస్ట్రేలియన్ దాడి కూడా దక్షిణాఫ్రికాకు తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం సాధించే అవకాశం ఇవ్వలేదు. దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌ను 138 పరుగులకే ముగించడం ద్వారా 74 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించింది. ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ 28 పరుగులకు ఆరు వికెట్లు పడగొట్టాడు. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్ ఉత్తేజకరమైన మలుపుకు చేరుకుంది. మొదటి ఇన్నింగ్స్‌లో వెనుకబడినప్పటికీ దక్షిణాఫ్రికా తన ఐసీసీ టైటిల్ కరువును ముగించే అవకాశం ఉంది.

## భారత్‌లో తొలి రగ్బీ ప్రీమియర్ లీగ్




స్పోర్ట్స్ న్యూస్,12 జూన్ (క్రాంతి న్యూస్ ): భారత్‌లో తొలి రగ్బీ ప్రీమియర్ లీగ్‌కు వేళయైంది. ఈ నెలలో మొదలుకానున్న లీగ్ ఆధారిత రగ్బీ ఎస్ టోర్నీలో వివిధ దేశాల ప్లేయర్లు బరిలోకి దిగుతున్నారు. అంతర్జాతీయ స్థాయి ప్లేయర్లతో కలిసి తమ ప్రతిభకు మెరుగులు అద్దుకునేందుకు దేశ రగ్బీ ఆటగాళ్లకు మంచి అవకాశమని నిర్వాహకులు పేర్కొన్నారు. జీఎంఆర్ రగ్బీ ప్రీమియర్ లీగ్ కోసం ఇండియన్ రగ్బీ ఫుట్‌బాల్ యూనియన్(ఐఆర్‌ఎఫ్‌యూ)తో క్యాప్‌జెమిని సంస్థ తమ భాగస్వామ్యాన్ని అందించనుంది. రగ్బీ 7ఎస్ ఫార్మాట్‌లో జరిగే ఈ లీగ్‌లో ప్లేయర్ల ప్రదర్శన మెరుగు పర్చడం, ఆటగాళ్ల ప్రొఫైల్స్‌ను అభివృద్ధి చేయడంలో ఈ సంస్థ సహకరించనుంది. ఈ కార్యక్రమంలో ఇండియన్ రగ్బీ ఫుట్‌బాల్ యూనియన్ అధ్యక్షుడు రాహుల్ బోస్, జీఎంఆర్ స్పోర్ట్స్ సీఈవో సత్యం త్రివేది, క్యాప్‌జెమిని సీఈవో అశ్విన్ పాల్గొన్నారు.

## సూర్యవంశీ, గేల్ రికార్డ్‌లను బ్రేక్ చేసిన మాన్‌స్టర్



స్పోర్ట్స్ న్యూస్,12 జూన్ (క్రాంతి న్యూస్ ):మేజర్ లీగ్ క్రికెట్(ఎమ్మెల్సీ ) 2025 సీజన్ అద్భుతమైన ఆరంభాన్ని అందుకుంది. టోర్నమెంట్‌లోని మొదటి మ్యాచ్‌లోనే న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ ఫిన్ అలెన్ సంచలనం సృష్టించాడు. శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్ తరపున వాషింగ్టన్ ఫ్రీడమ్ పై అలెన్ కేవలం 51 బంతుల్లో 151 పరుగులు చేసి, టీ20 క్రికెట్ చరిత్రలో పలు రికార్డులను బద్దలు కొట్టాడు. ఈ అసాధారణ ఇన్నింగ్స్‌తో శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్ 123 పరుగుల భారీ తేడాతో వాషింగ్టన్ ఫ్రీడమ్ ను చిత్తు చేసింది.

సిక్సర్ల సునామీ: క్రిస్ గేల్ రికార్డు బద్దలు..!

ఫిన్ అలెన్ ఇన్నింగ్స్‌లో అత్యంత ఆకర్షణీయమైన అంశం అతను బాదిన సిక్సర్ల సంఖ్య. అలెన్ 19 సిక్సర్లు కొట్టి, టీ20 ఇన్నింగ్స్ లో అత్యధిక సిక్సర్లు బాదిన క్రిస్ గేల్ (18 సిక్సర్లు) రికార్డును అధిగమించాడు. 2017లో బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ లో రంగపూర్ రైడర్స్ తరపున క్రిస్ గేల్ ఈ రికార్డును నెలకొల్పగా, ఎస్టోనియాకు చెందిన సాహిల్ చౌహాన్ కూడా 2024లో 18 సిక్సర్లతో ఈ రికార్డును సమం చేశాడు. ఇప్పుడు ఫిన్ అలెన్ 19 సిక్సర్లతో వారిద్దరినీ అధిగమించి సరికొత్త రికార్డు సృష్టించాడు.

వేగవంతమైన 150: అలెన్ తన 150 పరుగులను కేవలం 49 బంతుల్లోనే సాధించి, టీ20 క్రికెట్ లో అత్యంత వేగంగా 150 పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. గతంలో ఈ రికార్డు డెవాల్డ్ బ్రేవస్ (52 బంతులు) పేరిట ఉండేది.

ఎమ్మెల్సీ లో అత్యధిక వ్యక్తిగత స్కోరు: ఫిన్ అలెన్ 151 పరుగుల ఇన్నింగ్స్ %మీజ% చరిత్రలో అత్యధిక వ్యక్తిగత స్కోరుగా నమోదైంది. గతంలో నికోలస్ పూరన్ 2023 ఫైనల్ లో చేసిన 137 పరుగులే అత్యధికం.

ఎమ్మెల్సీ లో వేగవంతమైన సెంచరీ: అలెన్ కేవలం 34 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి, ఎమ్మెల్సీ లో అత్యంత వేగవంతమైన సెంచరీని నమోదు చేశాడు. ఇది టీ20 ఫ్రాంచైజ్ లీగ్ లలో క్రిస్ గేల్ (30 బంతులు, ఐపీఎల్ 2013) తర్వాత రెండో అత్యంత వేగవంతమైన సెంచరీ.

ఎమ్మెల్సీ లో అత్యధిక టీమ్ స్కోరు: శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్ అలెన్ విధ్వంసకర బ్యాటింగ్ పుణ్యమా అని 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 269 పరుగులు చేసింది. ఇది ఎమ్మెల్సీ చరిత్రలో అత్యధిక టీమ్ స్కోరుగా నిలిచింది. అమెరికా గడ్డపై టీ20 మ్యాచ్ లో 200 పరుగుల మార్కును దాటిన తొలి జట్టుగా యునికార్న్స్ నిలిచింది.

ఎమ్మెల్సీ లో అత్యధిక పరుగుల తేడాతో విజయం: 123 పరుగుల తేడాతో గెలిచిన శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్, ఎమ్మెల్సీ చరిత్రలో అత్యధిక పరుగుల తేడాతో విజయం సాధించిన జట్టుగా రికార్డు సృష్టించింది.

వాషింగ్టన్ ఫ్రీడమ్ కు కెప్టెన్ గా వ్యవహరించిన గ్లెన్ మాక్స్ వెల్, అలెన్ బ్యాటింగ్‌ను అభినందించాడు. పిచ్ బ్యాటింగ్ కు అనుకూలంగా ఉందని, బౌండరీలు చిన్నవిగా ఉన్నాయని, కానీ అలెన్ ఆధిపత్యం తమ ప్రణాళికలను దెబ్బతీసిందని పేర్కొన్నాడు.

ఫిన్ అలెన్ ఈ రికార్డు బ్రేకింగ్ ఇన్నింగ్స్ తో మేజర్ లీగ్ క్రికెట్ 2025 సీజన్ కు అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. రాబోయే మ్యాచ్ లలో మరిన్ని అద్భుత ప్రదర్శనలను ఆశించవచ్చు.

## ఇండియాకు తిరిగొచ్చిన గౌతం గంభీర్



స్పోర్ట్స్ న్యూస్,12 జూన్ (క్రాంతి న్యూస్ ): టీమిండియా క్రికెట్ కోచ్ గౌతం గంభీర్ . ఇంగ్లండ్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చాడు. ఫ్యామిలీ ఎమర్జెన్సీ వల్ల అతను వచ్చినట్లు తెలుస్తోంది. జూన్ 20వ తేదీ నుంచి ఇంగ్లండ్‌తో అయిదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ప్రారంభం కావాల్సి ఉన్నది. గౌతం గంభీర్ తల్లికి గుండెపోటు వచ్చినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలిసింది. ఆమె ప్రస్తుతం ఐసీయూలో ఉన్నారు. అయితే వచ్చే వారం మళ్లీ గంభీర్ .. ఇంగ్లండ్‌కు వెళ్లే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

KR TV క్రాంతి
శనివారం 14 జూన్ 2025
సినిమా న్యూస్
epaper.krtvnews.com

# నా మాటలను తప్పుగా అర్థం చేసుకున్నారు: నటి



క్యాస్టింగ్ కౌచ్‌ను ఉద్దేశించి గతంలో తాను చేసిన వ్యాఖ్యలను కొంతమంది తప్పుగా అర్థం చేసుకున్నారని 'దంగల్' నటి ఫాతిమా సనా షేక్ తెలిపారు. దక్షిణాది చిత్ర పరిశ్రమ మొత్తాన్ని తాను తప్పు పట్టలేదని ఆమె అన్నారు. ఇటీవల ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "నా వ్యాఖ్యలను కొంతమంది తప్పుగా అర్థం చేసుకున్నారు. దక్షిణాది చిత్ర పరిశ్రమ మొత్తం క్యాస్టింగ్ కౌచ్ ఉంటుందని నేను చెప్పలేదు. ఆ పరిశ్రమలో నాకు ఎదురైన సంఘటనలను గురించి మాత్రమే చెప్పా. నా వ్యాఖ్యల చుట్టూ అనవసర రాద్ధాంతం జరిగింది. మహిళలకు ప్రతి పరిశ్రమలో ఇలాంటి సందర్భాలు ఎదురవుతూనే ఉంటాయి. నా వ్యాఖ్యలను ఎందుకు తప్పుగా అర్థం చేసుకున్నారో తెలియడం లేదు. నన్ను ఇబ్బందిపెట్టిన వ్యక్తి ఒక చిన్నస్థాయి క్యాస్టింగ్ ఏజెంట్ లేదా నిర్మాత అయి ఉండొచ్చు. అంతేకానీ, ఆ పరిశ్రమ మొత్తాన్ని నిందించడం నా ఉద్దేశం కాదు" అని ఆమె స్పష్టతనిచ్చారు.

2015లో విడుదలైన 'నువ్వు నేను ఒకటవుదాం' అనే తెలుగు సినిమా కోసం ఫాతిమా వర్క్ చేశారు. ఈ సినిమా తర్వాత ఆమె 'దంగల్'లో భాగమై గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ ఏడాది ఆరంభంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె దక్షిణాదిలో వర్క్ చేయడంపై మాట్లాడారు. ఈ పరిశ్రమలో తనకు ఎదురైన చేదు అనుభవాలను బయటపెట్టారు. "దక్షిణాదిలో సినిమాలు చేస్తున్న రోజుల్లో ఒక క్యాస్టింగ్ ఏజెంట్ నాతో ఇబ్బందికరంగా ప్రవర్తించాడు. సినిమా కోసం ఏం చేయడానికైనా సిద్ధమేనా అని అడిగాడు. అతడి మాటల్లోని ద్వంద్వార్థం మొదట నాకు అర్థం కాలేదు. పాత్ర కోసం ఎంతయినా కష్టపడతానని చెప్పా. కానీ, ఆ వ్యక్తి మాత్రం అదే మాటను పదేపదే అడిగాడు. దాంతో అతడి మాటల్లోని అర్థాన్ని గ్రహించా. హైదరాబాద్‌లో మరో సంఘటనను ఎదుర్కొన్నాను. అక్కడ కొంతమంది నిర్మాతలు హీరోయిన్స్‌తో క్యాస్టింగ్ కౌచ్ గురించి ఓపెన్‌గా మాట్లాడుతుంటారు" అని ఆమె చెప్పారు.




# వెంకీ సినిమా ఖరారు

త్రివిక్రమ్ దర్శకత్వంలో... వెంకటేశ్ కథానాయకుడిగా తెరకెక్కనున్న సినిమా అధికారికంగా ఖరారైంది. నిర్మాత సూర్యదేవర నాగవంశీ గురువారం ఎక్స్‌లో ఈ సినిమాపై స్పష్టతనిచ్చారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై రూపొందనున్న ఈ సినిమా త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లే అవకాశాలున్నాయి. సంచలన విజయం సాధించిన 'సంక్రాంతికి వస్తున్నాం' తర్వాత వెంకటేశ్ సోలోగా నటిస్తున్న సినిమా ఇదే. వెంకటేశ్ కథానాయకుడిగా ఇది వరకు వచ్చిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' సినిమాలకు త్రివిక్రమ్ స్క్రిప్ట్‌ని అందించారు. ప్రత్యేకమైన ఈ కలయికపై భారీ అంచనాలున్నాయి.

జులైలో లేదా ఆగస్టులో ఈ సినిమా పట్టాలెక్కే అవకాశము

# 2 గంటల్లో 7 ప్రాజెక్ట్‌లు చేశా: అమితాబ్ బచ్చన్



తన డైలీ లైఫ్ స్టైల్‌ను తెలియజేస్తూ తరచూ బ్లాగ్‌లో పోస్టులు పెడుతుంటారు అగ్ర నటుడు అమితాబ్ బచ్చన్ . తాజాగా ఆయన తన వర్క్ లైఫ్ గురించి పోస్ట్ పెట్టారు. సుమారు 2 గంటల్లోనే తాను చాలా వర్క్బ చేశానని చెప్పారు. వర్క్‌లో తన స్పీడ్ చూసి ఒక దర్శకుడు చమత్కారం చేశాడని అన్నారు. ఇంత స్పీడ్‌గా వర్క్ చేయడం కరెక్ట్ కాదని దర్శకుడు తనతో చెప్పారని ఆయన పేర్కొన్నారు.

"పని చేయడంలో ఎంతో ఆనందం ఉంటుంది. కేవలం రెండు గంటల్లో ఐదు సినిమాలు, రెండు ఫొటోషూట్‌ల కోసం వర్క్ చేశా. అవన్నీ కూడా ఒక వాణిజ్య ప్రకటన కోసమే అయినప్పటికీ ఇంత త్వరగా వాటిని పూర్తి చేసినందుకు ఎంతో సంతోషంగా అనిపించింది. వర్క్‌లో నా స్పీడ్ చూసి దర్శకుడు, సిబ్బంది షాకయ్యారు. పని చేసే విధానాన్ని నేను పాడుచేస్తున్నానంటూ ఆయన చమత్కారం చేశారు. కానీ, నాకు మాత్రం ఇలా వర్క్ చేయడం చాలా సంతోషంగా అనిపించింది. సినిమా పైనే ఆధారపడే ఎంతోమంది కార్మికులను దృష్టిలో ఉంచుకుని వారి కోసమే నేను వరుస వర్క్బ చేస్తున్నా" అని అమితాబ్ బచ్చన్ పేర్కొన్నారు. తాను కెరీర్ ప్రారంభించిన నాటినుంచి ఇప్పటివరకూ సినీ ప్రపంచంలో తాను ఎన్నో మార్పులు చూశానని ఆయన రాసుకొచ్చారు. 82 ఏళ్ల వయసులోనూ ఆయన వరుసగా ప్రాజెక్టులు చేయడంపై నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# లోకేశ్ యూనివర్స్‌లోకి అనుష్క?



చేతిలో విజయాలున్నా... అవకాశాలు వరుస కడుతున్నా సినిమాల విషయంలో ఆచితూచే అడుగులేస్తోంది నటి అనుష్క . ఆమె ప్రస్తుతం తెలుగులో 'ఘాటి'తో అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇది జులై 11న థియేటర్లలోకి రానుంది. అలాగే మలయాళంలో 'కథనార్ – ది వైల్డ్ సోర్సెరర్' అనే చిత్రాన్ని పూర్తి చేసింది. ఇది ఈ ఏడాదిలోనే తెరపైకి రానున్నట్లు తెలుస్తోంది. కానీ, వీటి తర్వాత ఆమె చేయనున్న సినిమా ఏదన్నది ఇంకా ప్రకటించలేదు. అయితే ఇప్పుడీ అంశంపై ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. ఆమె దర్శకుడు లోకేశ్ కనగరాజ్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగం కానున్నట్లు తెలుస్తోంది.

ప్రస్తుతం దీనిలో భాగంగానే కథానాయకుడు కార్తితో లోకేశ్ 'ఖైదీ 2'ను పట్టాలెక్కించనున్న సంగతి తెలిసిందే. విజయవంతమైన 'ఖైదీ' సినిమాకి ప్రీక్వెల్‌గా ముస్తాబు కానున్న ఈ చిత్రంలో అనుష్క ఓ శక్తిమంతమైన పాత్ర పోషించనుందని సమాచారం. ఇప్పటికే ఈ పాత్ర విషయమై ఆమెతో సంప్రదింపులు జరిగినట్లు తెలిసింది. ఒకవేళ ఇదే నిజమైతే కార్తితో ఆమెకిది రెండో సినిమా అవుతుంది. గతంలో వీళ్లిద్దరూ 'అలెక్స్ పాండియన్'లో జంటగా అలరించారు. దీనిపై త్వరలో స్పష్టత వచ్చే అవకాశముంది. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఈ సినిమా సెప్టెంబరు నుంచి సెట్స్‌పైకి వెళ్లనున్నట్లు తెలుస్తోంది.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com